# నీడలేని నిజాలు

(౨-వ పేజీ తరువాయి)

'బంద్' అయిపోయింది. పాట ఆగిపోగానే పందిట్లో మా వాడి డ్రబలి పోయింది. సందడి ఎక్కువైంది. సారా సీసా—'భోళ్ళ భోళ్ళ' శబ్దం యినుమడించింది. ఇందాక కట్టించి గ్రామఫోనుపాట సందడిలో ఎవ్వరూ వినలేదు. వుండి వుండి ఎవరో కేకేశారు.

"పాటాపి......ఎవతో నక్కి"

మరియమ్మకు స్పష్టంగా వినబడ్డది. కేక వేసింది పిచ్చిగాడు. వాడి శరీరాన్ని చిన్న పెదడు "డైవోర్సు" చేసింది—సారా మత్తులో.

మరియమ్మ యిక వూరుకోలేకపోయింది. పందిట్లోకి వచ్చి, బడి పిల్లలమీది అధికార స్వరంతో విరుచుకున్నది.

"మొగాడికి సిగ్గులేక పోయింది. దమ్మిడీ లేదు చేతగాలే. కుంకకొడుకు తేరసొమ్మని తాగి పేలటం గూడానా? చూశావా ఎబ్బయ్యా!...మాట్లాడవేం పున్నయ్యమామా! పురుగులు బడి పోతాడు ఆస్టో. మా రుణం తీర్చుకొంటావేమొ కుట్టి..."

అందరూ విన్నారు. కాని ఆ తిట్టికాయలు ఎవరికైతే నిర్దేశింపబడ్డవో ఆ పెద్దమనిషి వినలేదు. వినక వికటంగా నవ్వాడు. పందిరి వూగింది. పిచ్చిగాడి తూలుడు ఎక్కువైంది. భూమిమీద నిలవలేక పున్నయ్య మామమీద పడ్డాడు. అప్పటికే పున్నయ్య మామలో పులులూ, కోతులూ, నక్కలూ సారావాసనకు మేలుకొని తందనాలు తొక్కుతున్నై. పున్నయ్య మానవ-మృగస్వామి స్వరూపం దాల్చాడు.

"అరేయ్.....దొంగ...తాగి.....ఆడదాన్ని...మా-ట-లంటావా..." అని తొడ చరిచాడు. కాని అప్పటికే భూమి వున్న చోటునుండి కదిలింది. పడిపోయాడు గాని సమయానికి మరియమ్మ పచ్చకోక పమిటె దొరికింది.

"ఛీ—తాగుబోతా..." అని మరియమ్మ విదిలించుకొని తప్పుకోబోయింది. కాని ఆలస్యమైపోయింది. పమిటె పున్నయ్య చేతిలో చిక్కింది.

తాగుబోతు ఆహ్వానితులందరూ ఒక్కసారి గొల్లుగా నవ్వారు. మరియమ్మకు ఏడుపొచ్చింది. ఎవ్వరూ వచ్చి తనపమిటె వదిలించలేదు. తాగుబోతులు పున్నయ్యపదం అందుకొన్నారు: పందిరి కోరస్ పాటతో ప్రతిధ్వనులు చేస్తున్నది.

'అప్పనాతవామనా ఓరోరి...షైరనా"

పిచ్చిగాడు తను సొంతంగా సోలోపాడుకొంటున్నాడు.

'కల్లుముంతో మాయమ్మనిను మరువజాలనే...పుల్లిపాయి పకోడీలు వుడుకుతున్నవి...'

వచ్చి పెడి మరియమ్మ తప్పించుకొని ఒక్కపరుగు తీసింది లోపలకు - తాగుబోతుల చప్పట్ల మధ్య.

తాగుబోతుల నాటకంలో అంకం మారింది. సారాగ్లాసులు నింపుతున్న శివయ్యను చంద్రాయి గట్టిగా కొట్టాడు. కారణం అకారణం. మిగతా తాగుబోతులంతా వెంటనే బాక్ గ్రౌండ్ పాటమార్చేశారు.

"చిన్నన్న పెళ్ళాం......మా వదినె
చత్తయ్య పెళ్ళాం......"

శివయ్య నిలవలేకపోయాడు. "నాడబ్బు నాకియ్యవమ్మా. ఈ ముండాకొడుకులికి నేనిక ఒక్క చుక్కగూడా పొయ్యను." అని మరియమ్మ గొంతుమీద కూర్చొన్నాడు.

తాగుబోతులు అదను పోగొట్టుకోలేదు. గ్లాసులు చేతికందినవి అందినట్టుగా విసిరారు. పెళ్లికొడుకుమీదుగా కుంపులొచ్చి వడుతున్నై - పిచ్చిగాడు 'సోలో' ఆపి సవాలు చేస్తున్నాడు. చంద్రాయి దాన్ని తర్జుమా చేస్తున్నాడు.

"చేతగాని నాయాళ్ళకు ... పెళ్ళంటరా... తెమ్మగ్రా ఎర్రిమొగమా – సారా దెమ్మగ్రా చివయ్యనీ...యాడకెళ్తా(గా)యాడి..."

యాకోబు శృంగారాధ్యాయం చాలించి రుద్రుడై లేచాడు. పెళ్లి చంద్రాయి జుట్టు బట్టుకొన్నాడు. పున్నయ్యా, పిచ్చిగాడూ, రత్తన్నా అడ్డం వచ్చారు. మిగతా తాగుబోతులు చుట్టుముట్టారు. దూరంనుండి చూస్తున్న మరియమ్మ భయంతోనే గుంపులో జొరబడి తమ్ముణ్ణి విడిపించబోయింది. పున్నయ్య మళ్లీ కొంగు లంకించుకున్నాడు...మూడురోజుల్నుండి నిద్రాహారాలు లేని మరియమ్మకు మూర్ఛ వచ్చింది ఆ సారాకంపులో.

సారాయి దొరక్క తాగుబోతులు వాళ్లలో వాళ్లు తన్నులాటలు ప్రారంభించారు. పున్నయ్యమీదకి పిచ్చిగాడు లేచాడు. "అరే, నువ్వు నాకు నీతులు...జెప్పి...... మరియమ్మను ముడతా వంటరా" అని. పున్నయ్య సీసాచాటుకు బోయి సీసాని ఒక్క తన్ను తన్నాడు. అది దొర్లుకుంటూ బోయి కరణంగారి గ్రామఫోనుమీద పడ్డది, రణధ్వనిలో అది ముక్కలు చెక్కలైపోయింది. పిచ్చిగాడి పూర్వీకులయిన అడవి కోతులూ, తిరపతి కొండముచ్చులూ పందిట్లో నటరాజనృత్యం జేయసాగినై. ప్రాణం వచ్చి కుర్చీలు గాలిలోకి లేచినై. ఊపుతో వచ్చి పెళ్లిసామగ్రిని కొట్టుకున్నై.

* * *

మర్నాడు ఫాదరీ వచ్చాడు—"మిషను వాళ్ళకు తప్పితే యింకోళ్లకు మిషను పాఠశాలల్లో వుద్యోగాలు దొరకవు. నువ్వు వేరే పని చూసుకోవటం మంచిది" అన్నాడు విరిగిన కుర్చీలకాళ్లను లెక్క పెడుతున్న యాకోబుతో.

మరియమ్మ వరదలితో అన్నది—

"యిదంతా నీకాలి మహత్యం తల్లీ..."

బాలమ్మకు ఆస్పత్రిలో కంటున్న తల్లుల మూల్గులు వినిపించినై

యాకోబు తిర్గి అప్ప నొసలు చూశాడు. విశ్వదేవతలు మాయమై - వుద్యోగాలు పోయిన భార్యాభర్తలూ, పుట్టెడు అప్పూ, విరిగిపోయిన బడి కుర్చీలూ, కరణంగారి పగిలిన ఫోనూ అక్కడ కనిపించినై ఈ నిజాలకు నీడలేదు ★

ఆంధ్రనాటకకళాపరిషత్తులో మొదటి బహుమతి పొందిన నాటకం!

మదరాసు ఆర్. ఆర్. సభ, మైలాపూర్‌లో

3-2-52 సాయంత్రం 6 గం. ఆదివారం

పినిశెట్టివారి **పల్లెపడుచు**

(అభిమానతరగతి మినహాగా) రు 5, 3, 2, 1

టిక్కెట్లు దొరకుచోట్లు:— హిమాలయా ఐస్ పార్లర్ (లజ్)
శివరామకృష్ణ కాఫీహోటల్ (పాండీబజారు)

గమనిక:—ఈనాటకాన్ని చూడగల సావకాశాన్ని జారవిడచిన అశ్రద్ధపై ప్రేక్షకలోకం వ్యతిరేకించింది. ఈనాటకాన్ని చూడ్డం బాధ్యతగా భావించింది. ఈబాధ్యతను మదరాసు ఆంధ్రులు విస్మరించరనే ఒక్క ప్రదర్శనాన్ని మాత్రం యిస్తున్నాం.

ఇట్లు, పాలకొల్లు ఆదర్శనాట్యమండలి.